meeting
Success
At Crowne Plaza

మీ తాతయ్యలతో చనువుగా ఉంటారా? అమ్మమ్మ, నానమ్మలతోనా? కారణాలేమిటి.

నాకు మా తాతగారు లేరు. నాకు మా అమ్మమ్మ, నానమ్మ ఉన్నారు నేను మా అమ్మమ్మ నానమ్మలతో చాలా చనువుగా ఉంటాను. దానికి ఎన్నో కారణాలు గలవు. మా అమ్మమ్మ, నానమ్మకు చదువు రాదు. ఏ బస్సు ఎక్కడకు వెళ్తుందని వాళ్ళకు తెలియాలని నేను వాళ్ళకు అంకెలు మరియు అక్షరాలు నేర్పించాను.

ఆడుకునేటప్పుడు నేను చాలా మోసం చేస్తాను. కారమ్స్ ఆడేటప్పుడు నేను బోర్డును కొద్దిగ ఏటవాలుగా పెట్టి అన్ని కాయిన్లను రంధ్రాల్లో వేస్తాను. మేము ముగ్గురం ముక్కోణపు ఆకారంలో కూర్చొని కార్డ్లు ఒకరి దగ్గర నుండి ఇంకొకరికి దొబ్బుకుంటూ ఆడుకుంటాం.

నేను కంప్యూటర్ ఆడుకునేటప్పుడు మా అమ్మమ్మ, నానమ్మ నా దగ్గర రెండు కుర్చీలు వేసుకుని నేను ఆడే ఆటను చూస్తారు. నేను సైకిల్ ను లిఫ్ట్ లో పెట్టుకొని కిందికి వెళ్లి సైకిల్ తొక్కేటప్పుడు వాళ్ళు నాతో పాటు కిందికి వచ్చి చూస్తూ వుంటారు. అప్పుడప్పుడు నాకు చాకలేట్లు కూడా కొనిస్తారు. నాకు నిద్రపోయేటప్పుడు కథలు కూడా చెప్తారు. ఎప్పుడైనా మా అమ్మ నన్ను కొట్టడానికి వచ్చినప్పుడు మా నానమ్మ నన్ను తన గది లోకి తీసుకెళ్తుంది.

నాకు మా అమ్మమ్మ, నానమ్మ అంటే చాలా ఇష్టం.

- సుభాష్
VIII C, కువైట్

Crowne Plaza Kuwait, P.O. Box 18544 Farwaniya 81006 Kuwait, Tel: 4742000 - 4732100 Ext. 6333 Fax: 4732020 - 4732032